కృష్ణంగా

బియ్యం అందజేత



టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రానికి చెందిన గుంటోజు స్వరాజ్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు ఇన్‌స్పైర్ యూత్ ఆధ్వర్యంలో గురువారం 25కిలోల బియ్యంతో పాటు, 5కిలోల వంట నూనెను అందజేశారు. యూత్ అధ్యక్షుడు తడుక శ్రీకాంత్‌గౌడ్, మాడ గాని విజయ్, వెన్నెల రాజు, సుమన్, అనిల్, భిక్షపతి, సురేష్, నరేష్, నాగరాజు, రాజు, శ్రీకాంత్, నరేష్, మనోహర్, కిశోర్, కిరణ్, ప్రశాంత్, శ్రావన్, నిశాంత్, రమేష్, రామకృష్ణ, శ్రావణ్, నవీన్, కార్తీక్, అజయ్, శివ, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

చేయూత



ములుగు రూరల్: గోవిందరావుపేట మండలం దుంపెల్లిగూడెం గ్రామానికి చెందిన బొబ్బ మల్లారెడ్డి, మేకల మల్లయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ గురువారం పరామర్శించి ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం అదజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమయ్య, నాగేందర్‌రావు, జనార్ధన్‌రెడ్డి, కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

టేకుమట్ల(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి మండల కేంద్రంతో పాటు, మండలంలోని జగ్గయ్యపేటలో ఇటీవల మృతి చెందిన రాచర్ల కుమారస్వామి, బోడకుంట్ల రామకృష్ణ, నెల్లి శాంతమ్మ, అల్లూరి సమ్మయ్య కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మటిక సంతోష్, సర్పంచ్‌లు పాతపెల్లి సంతోష్, అంబాల చందు, వీరేశం, ఎంపీటీసీ హమీద్, కానుగంటి శ్రీనివాస్, యువజన నాయకులు సాంబారి సాయికుమార్, రైతుబంధు సమితి గ్రామ శాఖ అధ్యక్షులు సోమిడి మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



ఏటూరునాగారం: మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఏంపెల్లి ముతేష్‌ను నియమించినట్లు ఎంజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ముతేష్‌కు నియామక పత్రాన్ని అందించనట్లు వివరించారు. ఈ సందర్భంగా ముతేష్ మాట్లాడుతూ..ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు సంఘం జాతీయ అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గాదె రమేష్, చుంచు రవి లకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నల్లబెల్లి: దస్తగిరిపల్లి నుంచి నల్లబెల్లికి బీటీ రోడ్డు మంజూరు, కొండాయిల్‌పల్లి గ్రామంలో 100 శాతం సీసీ రోడ్లు నిర్మించడంకపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు ఎంపీపీ ఊడుగుల సునిత ఆధ్వర్యంలో మండలంలోని దస్తగిరిపల్లి, కొండాయిల్‌పల్లి గ్రామాల్లో గురువారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. దస్తగిరిపల్లి నుంచి నల్లబెల్లి, జాతీయ రహదారి నుంచి అర్శనపల్లి, రంగాపూర్ నుంచి ముచ్చింపుల, లక్ష్మీతండా బీటీ రోడ్డు నుంచి రంగయ్య చెరువు, కొండాయిల్‌పల్లి నుంచి నారక్కపేట గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.5.55 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, సర్పంచ్‌లు పెండ్యాల శ్రీలత, బొట్ల సువర్ణ, మామిండ్ల మోమన్ రెడ్డి, నాయకులు బాషబోయిన రాజు, కక్కెర్ల కృష్ణ, బొనగాని మోహన్ పాల్గొన్నారు.

చెత్తను తొలగించాలి

నర్సంపేట : నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌కు ప్రతిరోజు వందలాది మంది ప్రయాణికులు వచ్చి వెళ్తుంటారని పందులు స్వైర విహారం చేయకుండా ఉండేందుకు మున్సిపల్ సిబ్బంది చెత్తా చెదారాన్ని తీసుకెళ్లాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి అన్నారు. ఈమేరకు నర్సంపేట మున్సిపల్ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా విషయాన్ని తెలియజేశారు. నిత్యం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చెత్త పేరుకపోవడంతో ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని తెలిపారు. పందుల స్వైర విహారంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీఎం మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేశారు.



కాటారం: రాఖీ వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ కుటుంబసభ్యులు



రేగొండలో..



టేకుమట్ల జెడ్పీటీసీ తిరుపతిరెడ్డికి..



టేకుమట్లలో రాఖీ కడుతున్న చిన్నారులు

ఘనంగా రాఖీ పౌర్ణమి

అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలను జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్లు అన్నదమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. వివాహమై మెట్టినింటికి వెళ్లిన మహిళలతో పాటు ఉద్యోగం ఉపాధి, ఉన్నత చదువుల కోసం దూరప్రాంతాల్లో ఉంటున్న ఇంటి ఆడపడుచులు పుట్టింటికీ చేరుకుని సోదరులకు రాఖీ కట్టి ప్రేమ అనురాగాన్ని పంచుకున్నారు. రాఖీ కట్టిన ఆడపడుచులకు పూర్వపు ఆనవాయితీ ప్రకారంగా వారికి ఉన్నంతలో కానుకగా కొందరు నూతన దుస్తులు మరికొందరు నగదు ఇంకొందరు బంగారు ఆభరణాలను కానుకగా ఇచ్చి అప్యాయతను చాటుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



రేగొండలో రాఖీ కడుతున్న చిన్నారి



మొగుళ్లపల్లి: అన్నకు రాఖీ కడుతున్న చెల్లి



కాళేశ్వరం: రాఖీ కడుతున్న దేవస్థానం ధర్మకర్త ఓడేటి పద్మ



రేగొండ మండలం రంగయ్యపల్లిలో రాఖీ కడుతున్న ఎంపీపీ లక్ష్మి



మొగుళ్లపల్లిలో..



తాడిచర్లలో ..



టేకుమట్ల ఎంపీపీ సురేష్‌కు రాఖీ కడుతున్న సోదరి



రేగొండ ఎంపీపీ రాంప్రసాద్‌రావుకు..



టేకుమట్ల: ఎస్సైకి రాఖీ కడుతున్న చిన్నారి



రేగొండ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డికి..

గడ్డివామి దగ్ధం



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కాటారం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివామి దగ్ధమైన సంఘటన కాటారం మండలం ధర్మాసాగర్‌లో గురువారం చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన లక్ష్మయ్య తన ఇంటి పక్కన పశుగ్రాసం కోసం గడ్డివామి నిల్వ చేశాడు. మధ్యాహ్నం సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివామికి నిప్పంటుకొని మంటలు వ్యాపించాయి. గమనించిన చుట్టు పక్కలవారు, సర్పంచ్ మాదరి అనూషరాజు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ వచ్చే సమయానికి గడ్డివామి దగ్ధమైపోయింది. ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా ఆర్పివేయడంతో చుట్టూ పక్కల ఇళ్లకు అగ్ని ప్రమాదం తప్పింది. గడ్డివామి దగ్ధం అవడంతో సుమారు రూ.50వేల వరకు నష్టం వాటిల్లినట్లు లక్ష్మయ్య తెలిపారు. ప్రభుత్వం సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

సన్మానం

మొగుళ్లపల్లి: మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన బొద్దిరెడ్డి ఆదిరెడ్డి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యాడు. దీంతో సర్పంచ్ నైనకంటి ప్రభాకర్‌రెడ్డితో పాటు పాలకవర్గం సభ్యులు ఆదిరెడ్డిని గురువారం సన్మానించారు. ఉప సర్పంచ్ మాదం రాజయ్య, వార్డు సభ్యులు బొద్దిరెడ్డి జయపాల్‌రెడ్డి, కట్కూరి ఐలయ్య, మాదం సురేష్, జయపాల్, డీవీఎస్ చారి, సమ్మయ్య, తిరుపతిరెడ్డి, రాంరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి మాజీ సర్పంచ్ దంపతులు

గీసుకొండ: మండలంలోని వంచనగిరి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు గూబల కవిత రమేశ్ దంపతులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం జరిగిన కార్యక్రమంలో వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కొల్లూరి రవీందర్, ఎలుకుర్తి సర్పంచ్ పూండ్రు జయపాల్‌రెడ్డి, కొట్ర రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న సీఐ కుమార్



తనిఖీలు చేస్తున్న పోలీసులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ సమీపంలో సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో గురువారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనాదారులు వాహణానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఎస్సై కొప్పుల తిరుపతి రావు, సీఆర్‌పిఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.
మండల పరిధిలోని ఆలుబాక గ్రామ శివారుల్లో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో గురువారం వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వెంకటాపురం మండలానికి వచ్చి వెళ్లే వాహణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు తారస పడితే వారి వద్ద నుంచి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. ఈ తనిఖీల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సివిల్ పోలీసులతో పాటు తదితరులు ఉన్నారు.

గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపుపై హర్షం



మాట్లాడుతున్న నాయకులు

ములుగు రూరల్: ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం గ్యాస్ సిలిండర్‌పై ధర తగ్గింపుపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గోవిందరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్‌పై రూ.2 వందలు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లకు రూ.400 రాయితీ కల్పించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్‌రెడ్డి, సాంబశివరెడ్డి, సత్యనారాయణ, అంతిరెడ్డి, చంద జ్యోతి, స్వప్న, లలిత, సుజాతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే బీజేపీ లక్ష్యం



మాట్లాడుతున్న భిక్షపతి

నడికూడ: దేశంలోని అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించడమే బీజేపీ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మండలంలోని వెంకటేశ్వరపల్లిలో బీజేపీ నేత డాక్టర్ కాళీప్రసాద్‌తో కలసి వెంకటేశ్వరస్వామి దేవాయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్‌ఎస్‌కు వేసినట్లేనని, కేసీఆర్ ప్రభుత్వం కేవలం హామీల ప్రభుత్వమేనని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం బీజేపీ నేత డాక్టర్ కాళీప్రసాద్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు చెంచాలతో ఆస్తులు తవ్వుకుంటే, ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వం జేసీబీలతో తెలంగాణ ఆస్తులను కొల్లగొడుతున్నారని అన్నారు. గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది నాయకులు పార్టీలో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు.

పారదర్శకంగా ఎంపిక చేయాలి



సుమన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో ఇళ్లను పాదర్శకంగా అర్హులను గుర్తించి ఎంపిక చేయాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయలంలో తహసీల్దార్ సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకంలో భాగంగా దరఖాస్తులు చేసుకున్న వాటిపై విచారణ జరిపించి ఏలాంటి ఒత్తిళ్లు లేకుండా ఎంపిక చేసి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. గృహలక్ష్మి కోసం ఎక్కువగా దళితులు, నిరుపేదలు, దివ్యాంగులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవైఎస్ జిల్లా కార్యదర్శి గుర్రపు రాజేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై

వాజేడు: సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వాజేడు ఎస్సై వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల పరిధిలోని పూసూరు గ్రామంలో గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నే రాలతో చాలా ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలన్నారు.

శునకానికి రాఖీ



రాఖీ కడుతున్న సంతోషి

కాటారం: సోదరి సోదరుల మధ్య రక్షాబంధన్ కేవలం మనుషులకే కాదు పెంపుడు జంతువులతో కూడా జరుపుకోవచ్చని ఓ సోదరి పెంపుడు కుక్కకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన సంఘటన కాటారం మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకొంది. మండల కేంద్రానికి చెందిన పనకంటి ప్రకాశ్ ఇంట్లో పెంచుకుంటున్న భైరవ అనే శునకానికి అతడి కూతురు సంతోషి రాఖీ కట్టి సోదరి ప్రేమను చాటుకొంది. ఎనిమిది సంవత్సరాలుగా భైరవ శునకాన్ని పెంచుకుంటున్నట్లు ప్రతీ ఏడాది రాఖీ కడుతున్నట్లు తెలిపారు.

ప్రమాదకరంగా కల్వర్టులు



సైడ్ వాల్ కూలిన బొగ్గులవాగు వంతెన

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

మల్హర్: మండలంలోని మల్లారం ఆరెవాగు కల్వర్టు, కొయ్యూరు నాగులమ్మ సమీపంలోని ప్రాంతంలోని బొగ్గుల వాగు కల్వర్టు, కొయ్యూరు పరిసర ప్రాతంలోని రోడ్డం లోలెవల్ కల్వర్టు ప్రమాదకరంగా మారాయి. మల్లారం ఆరెవాగు వాగు పలు చోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కొయ్యూరు రోడ్డుపై లోలెవల్ కల్వర్టుపై ఉన్న సీసీ రోడ్డు పగులు ఏర్పడి భారీగా గుంతలు పడ్డాయి. అలాగే గతంలో కొయ్యూరు బొగ్గుల వంతెనకు ఉన్న సైడ్ వాల్‌ను లారీ ఢీకొట్టడంతో వాల్ సగభాగం కూలిపోయింది. ఈ కల్వర్టుల గుండా నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. ఈ మార్గంలో ప్రయాణించే వారు ఏమాత్రం ఏమరుపాటుగా ప్రయాణించిన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. గతంలో ఈ వంతెనలపై వాహనాదారులకు ప్రమాదాలుకు గురైన సందర్భాలు ఉన్నాయి. మల్లారం ఆరెవాగు వంతెన పై గుంతలు పడిన చోట్ల మట్టితో నింపి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకుటుంన్నా రు. భారీ వాహనాలు నడుస్తున్న క్రమంలో మూడు, నాలుగు రోజుల్లోనే మట్టి నింపిన చోట గుంతలు అవుతున్నాయి. జిల్లా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న వంతెనలకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



లోలెవల్ కల్వర్టు సీసీ రోడ్డుపై ఏర్పడిన గుంతలు

మరమ్మతులు చేపట్టాలి



మాల్లారం ఆరెవాగు వంతెనపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలు కురిసినప్పడల్ల గుంతల్లో నీరు చేరి కనపించడం లేదు. గుంతలో మట్టి నింపి తాత్కాలిక మరమ్మతులు చేపట్టకుండా శాశ్వత మరమ్మతులు చేపట్టాలి.

- రవి, తాడిచర్ల, మల్హర్

అధికారులు స్పందించాలి



కొయ్యూరు లోలెవల్ వంతెనపై సీసీ రోడ్డుపై భారీగా గుంతులు ఏర్పడ్డాయి. గుంతలు కనబడిక గతంలో పలువురు వాహనాదారులకు ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి

- రమేష్‌రెడ్డి, వల్లెకుంట, మల్హర్